


"ఏమిటింతాలస్యం?" గుస గుసగా అడిగాడు ప్రవీణ్.

"ఏం చెయ్యమంటావ్? మా ఆయన ఆఫీసుకు వెళ్లేవరకు ఉండాలా, వద్దా?... మనం తొందరపడితే రహస్యం కాస్తా రట్టు అయిపోతుంది. శాశ్వతంగా మన కనెక్షన్ కట్ అయిపోతుంది." చెప్పింది అనసూయ.

# మిడ్‌నైట్ ఛానెల్

"అవును కదా, అసలే సతీ అనసూయ వాయె... ఆ మహా పతివ్రత పేరు పెట్టుకుని ఇవ్వేం పనులు? తప్పు కదూ!..." అన్నాడు ప్రవీణ్ ఆమెను మంచం మీదకు లాగుతూ.

"అసూయ లేనిది అనసూయ. అంతవరకే! అయినా నేను నిజంగా మహా సాధ్వినే! ఏకపతీ వ్రతురాల్నే! నువ్వే సజావుగా సంసారం చేసుకుంటూ భర్త చాటున బతుకుతున్న నా పాతివ్రత్యాన్ని మంటగలిపావు. మా ఆయనకు ద్రోహం చేయటానికి పురికొల్పావు..."

"అవునవును. నీ మనసులో నామీద మోహం లేకుండానే వచ్చి, నా ఒళ్లో వాలావా? తప్పు నీది కాదు, నాది కాదు నీ మనసుది! అది నీ మాట లినకుండా మొండికేసింది. దాంతో నామీద కుగాలి మళ్లింది. నా పాన్పు పావనం చేశావు." ప్రవీణ్ ఆమెను బిగి కౌగిలిలో బంధిస్తూ నవ్వాడు.




"అదిగో, ఆ నవ్వే నన్ను మోసం చేసింది. నిజంగా పెళ్లికి ముందు ఎంతమంది కుర్రాళ్లు నాకు గాలం వేయటానికి ప్రయత్నించినా ఎవరికీ లొంగలేదు. పెళ్లయ్యే వరకు కన్నెపిల్లనే. నా కన్యత్వాన్ని భగ్నం చేసిన మొదటి మగాడు మా ఆయనే! నా పాతివ్రత్యాన్ని భగ్నం చేసిన మొదటి మగాడివి నువ్వు."

"అయినా నన్నాడిపోసుకుంటావేం? నేనేం చేశాను? మీ ఆయన పక్కలో పడుకున్న దాన్ని లేపుకొచ్చానా? నీ బేర్‌బాడీ ఫోటోలు తీసి నిన్ను బ్లాక్ మెయిల్ చేశానా? నీ అంతట నువ్వే నన్ను వలచి వరించి వచ్చావు. వనిత తనంత వలచివచ్చింది కదా అని చులకన చేశానా? నా బెడ్‌మీద పెట్టుకుని పూజి

# భర్తచాటు భార్య

బొమ్మిడి అచ్చారావు




స్తున్నా కదా...'' ఆమె అందాలతో ఆడుకుంటూ అన్నాడు ప్రవీణ్.

''అబ్బ, అప్పుడే తొందర! కాసేపు మాటా మంతీ ఏం లేదు. ఇలా వచ్చానో లేదో అలా పక్క మీదకు లాగెయ్యటమే!...''

''అసలు మన కనెక్షనే అది కదా! అయినా మొగుడు చాటు పెళ్లానివి కదా, ఎంత తొందరగా నీ గూటికి చేరిపోతే అంత సేఫ్టీనే కదా అని!'' నవ్వాడు ప్రవీణ్.

''అంటే మనది కేవలం శారీరక సంబంధమేనా? మానసికంగా మన ఆలోచనలు, అభిప్రాయాలు, ప్రేమాభిమానాలు ఒకటేనన్న నీ కబుర్లన్నీ పోచికోలు కబుర్లు, అవకాశవాద వాదనలూ అన్న మాట! నీ విషయం తెలిసి కూడా నీకోసం నేను వెంపర్లాడటం శుద్ధ దండగ! ఇప్పటికైనా నీ మనసులోని భావాలు బయటపడ్డాయి. వస్తాను, బై!'' అంటూ చీర సర్దుకుని మంచం దిగిపోయింది అనసూయ.

''బుద్ధి తక్కువై నోరు జారాను. అంత మాత్రాన అది నా మనసులో మాట అనుకుని అపార్థం చేసుకుంటే ఎలా! తప్పయిపోయింది మహారాణీ! ఇదిగో లెంపలు వేసుకుంటున్నాను, సరేనా?''

''నువ్వు వేసుకోవటం కాదు, రెండు లెంపలు నేను వాయిస్తాను, అప్పటిగ్గాని నీకు బుద్ధిరాదు...'' అన్నది అనసూయ.

''నీ ఇష్టం వచ్చినట్టు వాయించు. ఈ శరీరం నీది... నీ ఇష్టమొచ్చినట్టు చేసుకో!'' గమ్మత్తుగా అంటూ తల వంచాడు ప్రవీణ్.

''నీ తప్పు నువు తెలుసుకున్నావుగా, క్షమించాను పో!'' అంది అనసూయ.

''మీ ఆయన ఎందుకైనా వెనక్కి వస్తే ఏం చేస్తావు? ఇంట్లో లేకపోతే అనుమానం రాదా?''

''మా ఆయన ఆఫీసుకు వెళ్తే పని రాక్షసుడు! తిరిగి రావటమంటూ జరిగితే రాత్రి ఎనిమిది దాటాకనే! కాబట్టి వెనక్కి వచ్చే ప్రసక్తి లేదు...''

''అది కాదు, ఏ ఫైలో ఏదైనా ముఖ్యమైన డాక్యుమెంట్ మరచిపోయి వెనక్కి రావచ్చు కదా ...!''

''అసలు, వెళ్లే ముందు మరచిపోతే కదా, వెనక్కి రావటానికి! చాలా జాగ్రత్త పరుడు, మా పెళ్లయిన యీ అయిదేళ్లలోను ఆఫీసుకు వెళ్లాక, సాయంత్రం లోపల తిరిగి రావటం ఎరగను. సెలవు రోజుల్లో కూడా ఆఫీసుకు వెళ్లటం అలవాటు ఆయనకి! జీతం మీద ఆధారపడ్డ వాళ్లం మరి. నీలా పెద్ద క్లాత్ మర్చెంట్ కాదు మా ఆయన!''

''అబ్బ, ఎందుకు చెప్పుతావులే! ఎంతయినా మీ ఆయన పక్షమే సుమా నువ్వు!''

''కాక...!? ఆయన నా మెళ్లో తాళి కట్టిన వ్యక్తి! నీమీది మోజుతో, ప్రేమతో నీకోసం వచ్చినా, అతన్ని ఎప్పటికీ వదులుకోలేను'' అనసూయ గొంతులో ధ్వనించిన నిజాయితీకి సిన్సియార్టీకి ఆశ్చర్యంగా చూశాడు ప్రవీణ్ ఆమెవంక.

''హాట్సాఫ్! నీలో ఇంత పతిభక్తి నిండి వుందని నేను ఊహించలేదు సుమా. వెరీగుడ్!..''

''వేళాకోళమా?''

''ఛఛ, అదేం కాదు. నిజంగానే చెపుతున్నాను. నీతో హాస్యమాడేటంత ధైర్యమే నాకు!? ఓసారి మా షాపు నించి చీరలు తీసుకు వెళ్లమని ఆఫర్ చేసినందుకుగ్గాను, నాకు ఇచ్చిన వార్నింగ్ నాకిప్పటికీ గుర్తుంది.''

''మరి, నీకే కదా పెద్ద బట్టల షాపుందని నాకు చీరలు ఆఫర్ చేస్తావా? అంటే నీ దగ్గరకు చీరల కోసమో, నగలకోసమో డబ్బు కోసమో ఆశించి వస్తున్నానని నువు భావిస్తే నేను వూరుకుంటాననుకున్నావా? అప్పుడు వెలయాలికి నాకు తేడా ఏముంటుంది? నీమీది ప్రేమతో నీకు లొంగిపోయినందుకు నా బలహీన మనసును నేను నిందించుకోని క్షణం లేదు. ఏదో, మనిద్దరికి అలా కలిసిపోయింది.''

''నువ్వు నా దగ్గరకు వచ్చినా, నేను నీ దగ్గరకు వచ్చినా అది కేవలం మనకు ఒకరి మీద మరొకరికి వున్న ప్రేమానురాగాల వల్ల మాత్రమే... ఓ.కే! నువ్వు ఆత్మాభిమానివని నాకు తెలీదా!'' రాజీకొచ్చాడు ప్రవీణ్.

''అలా రా దారికి!'' అంటూ మంచం దగ్గరగా వచ్చింది అనసూయ. ఆమెను సందిట బంధించి మంచం మీద పరుండ బెట్టాడు ప్రవీణ్. కొద్ది సేపటి వరకు వారిద్దరి మధ్య మాటల్లేవు.

❁ ❁ ❁

''ఇలా చీకటి పడిందో లేదో, అలా లోపలికి వచ్చేస్తావు. ఏదో, నీమీద మోజుతో నీ వల్లో పడిపోయినంత మాత్రాన తాళి కట్టిన వాడిలా అంత అధికారమేంటి నామీద?'' చిన్నగా నవ్వుతూ అన్నది సావిత్రి.

''మరి సతీ సావిత్రివి కదా, సత్యవంతుడు తిరిగొచ్చేస్తాడేమోనని భయం.'' సావిత్రిని సుతారంగా కౌగిలించుకుంటూ అన్నాడు రమాకాంత్.

''మా ఆయనకు నీలా గవర్నమెంటు ఉద్యోగమనుకున్నావేంటి? అయిదు కొట్టేసరికి ఆఫీసు వదిలేసి ఇంటికి రావటానికి? షాపు కట్టేసి వచ్చేటప్పటికి పది గంటలు పై మాటే!''

''అవుననుకో!.. మరీ లేటుగా ఇంటికి వెళ్తే మీ ఆవిడకు అనుమానం రాదూ...!? నేను తొమ్మిదింటికి వెళ్లినా సరే, అప్పుడే ఆఫీసు నుంచి వచ్చానంటే నమ్ముతుంది. అలాగని ప్రతిరాత్రి తొమ్మిది దాటాక వెళ్లాననుకో, ఎంతటి ప్రతివ్రతకైనా అనుమానం వచ్చేస్తుంది... అందుకే వీలయినంత తొందరగా నీ దగ్గర హాజరు వేయించేసుకుని వెళ్లిపోదామని నా ఆరాటం!'' ఆమె చెవుల మీద ముద్దు పెట్టుకుంటూ అన్నాడు రమాకాంత్.

''సపోజ్, మీ ఆవిడకు మనిద్దరి సంబంధం గురించి తెలిసి పోయిందనుకో, ఏం చేస్తుంది? కాసేపు గొడవ చేస్తుంది, పెందరాలే రమ్మని పోరు పెడుతుంది. అంతే కదా? ఆవిడకు భయపడి నన్నొ

దులుకోవు కదా...!''

''నిన్నొదులుకునే ప్రసక్తే లేదు. మా ఆవిడ కూడా నన్నొదులుకోటానికి ఇష్టపడదు. నేనంటే వల్లమాలిన ప్రేమ, భక్తి, గౌరవమూను.'' సావిత్రిని సందిట బంధించి ఆమె కళ్లలోకి చూసి నవ్వాడు రమాకాంత్.

''మీ ఆవిడకే గాని నాకు నీమీద ప్రేమ లేదన్న మాట! ఆమాటకొస్తే ప్రేమ, మోజు, ఆరాధన అన్నీ వున్నాయి నీమీద నాకు!... మీ ఆవిడ నిన్నెంత ప్రేమిస్తుందో, మా ఆయన అంతకు పదిరెట్లు నన్ను ప్రేమిస్తున్నాడు. నేనంటే వల్లమాలిన ఇష్టం, నమ్మకం ఆయనకు ...'' అతని కౌగిట్లో పరవశిస్తూ చెప్పింది సావిత్రి.

రమాకాంత్ ఆమెను పరుపు మీద పరుండ చేసి, ఆమె శరీరంలోని ఎత్తు పల్లాల మధ్య తలపెట్టి అదుముతూ చిన్నగా నవ్వాడు.

''అలా నవ్వకు. ఆ నవ్వుతోనే నన్ను పడగొట్టేశావు. నన్నెంతగానో ప్రేమించే మా ఆయనకు తెలియకుండా నీతో చాటుమాటు శృంగారం నడుపుతున్నానంటే, నాకే ఆశ్చర్యంగా వుంటుంది తలుచుకుంటుంటే...''

''నాకూ ఆశ్చర్యంగానే వుంటుంది. నా భార్య అనుకూలవతి. నేనంటే ప్రాణం పెడుతుంది. ఓ విధంగా అందగత్తె అనే చెప్పుకోవచ్చు. అయినప్పటికీ నాకు నీ మీదకే లాగుతుంది మనసు. ఓ పక్క నా భార్యకు ద్రోహం చేస్తున్నానేమో అనిపిస్తుంది. అందుకే అంటారేమో, పొరుగింటి పుల్లకూర రుచి, పెరటి మొక్క వైద్యానికి పనికి రాదు- మొదలైన సామెతలన్నీ!'' సావిత్రి శరీర వీణపై శ్రుతులు పలికిస్తూ అన్నాడు రమాకాంత్.

''ఓ పక్క నా కౌగిట్లో కరిగిపోతూ మీ ఆవిడ గురించి స్తోత్ర పాఠాలు వల్లిస్తున్నావేంటి?... వెళ్లు, మీ ఆవిడతోనే కులకరాదూ, నా దగ్గర కెందుకొచ్చావు?'' అతని చేతుల్ని విసిరికొడుతూ అన్నది.

రమాకాంత్ బతిమాలుకునే ధోరణిలో, ''అంత మాటనకు సావిత్రీ! నువ్వు లేకుండా, నీతో ఒక్కరాత్రి కూడా గడపకుండా ఉండలేకపోతున్నాను సుమా! నీ అందం ముందు, నువ్వు నా మీద చూపించే ప్రేమ ముందు మా ఆవిడ అందచందాలు ప్రేమ ఏపాటి? యు ఆర్ ఎన్ ఏంజిల్! అద్భుతమైన సౌందర్యం నీది!'' అన్నాడు.

''అలా రా దారికి!... మొదట్లో మా ఆయన వ్యాపారం మీద వచ్చే ఆదాయానికి ఇన్‌కంటాక్స్ పడకుండా చేస్తావనే ఆశతో నీమీద మోజుపడ్డాను, నీకు పడక సౌఖ్యాన్నిచ్చాను. కాని రాను రాను మా ఆయన్ను మరిపించే ఆనందాన్ని, సుఖాన్ని నువ్వు నాకిస్తుంటే నీకు దాసోహ మైపోయాను. ఈ బంధం దృఢమైనది.'' అన్నది సావిత్రి.

''అంటే, రామ్‌కో సిమెంట్ లాగానా?'' అన్నాడు రమాకాంత్.

ఇద్దరు ఫక్కున నవ్వుకున్నారు.

''నువ్వెప్పుడూ ఇలా నవ్వుతూనే వుండాలి డియర్, నువ్వు సీరియస్‌గా చూస్తే భరించలేను. నన్ను దూరం చేస్తే బతకలేను...'' ఆమె గుండెల లోయలో ముఖాన్ని రుద్దుకుంటూ అన్నాడు రమాకాంత్.

''మొత్తానికి ఇద్దరం తోడు దొంగలం. మా ఆయనకు తెలియకుండా నేను, మీ ఆవిడకు దొరక్కుండా నువ్వు ప్రేమాయణం సాగిస్తున్నాం... అన్నట్టు పండగ వస్తోంది కదా, మీక్కావలసిన బట్టలు మా షాపులో తీసుకోకూడదూ, డిస్కౌంట్ సేల్స్‌లో అమ్ముతున్నాం!?'' అన్నది సావిత్రి అతని భుజం చుట్టు చేతులు వేసి తనవైపుకు అదుముకుంటూ.

''అలాగే, తప్పకుండా తీసుకుంటాను. ప్రవీణ్ క్లాత్ స్టోర్స్ నాకు తెలి యనిదా? మీ ఆయన మా ఇన్‌కంటాక్స్ పరిధిలో వాడే కదా!...''

''బాబూ, కాస్త చూసి వడ్డించండి టాక్స్.''

''నిన్ను చూసి వడ్డించనా?''

ఇద్దరు నవ్వుకున్నారు.

❁ ❁ ❁

ప్రవీణ్ క్లాత్ స్టోర్సు ముందు స్కూటర్ ఆపి, ''దిగు. ఇక్కడ బట్టలు సరసమైన ధరలకు దొరుకుతాయట!'' అన్నాడు రమాకాంత్, భార్యతో - ప్రవీణ్ భార్యతో సరసాలు తలుచుకుంటూ.

షాపు పేరు చూసి షాకయింది అనసూయ. కౌంటర్లో కూచున్న ప్రవీణ్ బయటకు స్పష్టంగా కనిపిస్తున్నాడు.

''వద్దు, వద్దు, ఈ షాపులో వద్దు. వేరే షాపుకి వెళ్దాం'' అన్నది కంగారుగా అనసూయ.

''అదేంటి? ప్రస్తుతం సిటీలో వున్న పెద్ద మెగా షోరూమ్ ఇదే కదా! ఇందులో వద్దంటావేంటి?'' ఆశ్చర్యంగా అడిగాడు రమాకాంత్.


''డిస్కౌంట్ పేరుతో నాసిరకం గుడ్డలు అమ్ముతున్నారట. మన పక్కింటి వనజ చెప్పింది. పైగా ధరలు తగ్గించినట్టు కనిపించినా, అసలు ధరకన్న ఎక్కువ పెట్టి, ఆ వార తగ్గిస్తారంటే!.. పదండి వేరే షాపుకి పోదాం'' అన్నది సావిత్రి.

భార్య ఎందుకు తొందరపడుతుందో రమాకాంత్‌కి అర్థం కాలేదు. సావిత్రికిచ్చిన మాట నిలబెట్టుకోలేకపోతున్నానని లోపల బాధగా వుంది రమాకాంత్‌కి. తనకి ప్రవీణ్‌తో వున్న సంబంధం ఎక్కడ బయట పడిపోతుందేమోనని అనసూయకు భయంగా వుంది.


తన భార్య తనకు తెలియకుండా రమాకాంత్‌తో పడక సుఖాన్ని పంచుకుంటున్న నిజం తెలియని ప్రవీణ్ మాత్రం సీరియస్‌గా తన బేరాలు చూసుకుంటున్నాడు షాపులో.


**శ్రీ ముత్తుమారి అమ్మవారి అనుగ్రహము, ఆశీస్సులు పొందుటకు**
**తెలుగు దేశ కోటానుకోట్ల భక్త జనులకు ఒక్క అమృతమైన అవకాశం**

దక్షిణ భారతంలో, తమిళదేశంలో మిక్కిలి ప్రసిద్ధి పొందిన సమయపురం మహాశక్తి శ్రీముత్తుమారి అమ్మవారి కృపతో గత 25 సంవత్సరాలుగా తమిళ దేశ భక్త జనుల యొక్క కుటుంబములోనూ, జీవితంలోనూ సకల సుభిక్షములు, ఐశ్వర్యములు ఏర్పరచి, తమిళ భక్త జనుల మధ్య చెదరని పేరు ప్రతిష్ఠలు పొంది, మహాత్ములైన మహారాజ రాజశ్రీ ఎస్. భగవతి అమ్మవారి కుమారుడును మరియు పారంపర్య వృత్తి వారసులైన సమయపురం శ్రీ ముత్తుమారి అమ్మవారి కృపను, ఆశీస్సులను పొందిన దేవి ఉపాసకులు దైవ వాక్కులైన శ్రీశ్రీ ఎస్. శాస్త్రిదాస్ స్వాముల వారి వల్ల తమ జాతకము, చేతి రేఖలు రెండు లేకుండా శ్రీ ముత్తుమారి అమ్మవారి అనుగ్రహంతో తమ కుటుంభంలోను, జీవితంలోనూ ఉన్న మంచి, చెడులను తెలుసుకోవడానికిను, భవిష్యతు గురించి తెలుసుకొనుటకును తమరు న్యాయంగా తలచిన కార్యములు విజయం పొందుటకును, వివాహంలో ఆటంకములు ఉన్న ఆడవాళ్ళు, మగవాళ్ళను



మరియు వివాహమయి అనేక సంవత్సరాలుగా సంతాన ప్రాప్తి లేనివారును, చేసే వృత్తి మరియు ఉద్యోగములో అభివృద్ధి లేనివారును, శరీర సుభిక్షములు లేనివారును, మనోవేదనలు ఉన్నవాళ్ళను మరియు



తమ కుటుంభములోను, జీవితంలోను ఉన్న సకల సమస్యలకును స్వాములవారిని నేరుగా దర్శించి శ్రీ ముత్తుమారి అమ్మ వారి యొక్క కృపను ఆశీస్సులను పొంది, తమ కుటుంభంలోనూ, జీవితంలోను సకల విధమైన అష్టలక్ష్మీ కటాక్షములు, సౌభాగ్యములు పొందండి. నేరుగా రాలేని భక్త జనులు తమ పేరు, వయస్సు, సమస్యలు, లోపములు ఏమిటనేది వివరముగా, క్లుప్తముగా, ముఖ్యముగా తెలుగులో వ్రాసి తమ చిరునామాతో మూడు రూపాయల కవరు జతపరిచి S. SASTHRI DASS SWAMIGAL, SAKTHI NILAYAM, P.BOX No: 619, TRICHIRAPALLI - 620 008, SOUTH INDIA, అనే చిరునామా కు పంపిస్తే దానిని అమ్మవారి విశేష పూజలలో ఉంచి అమ్మవారి దైవ వాక్యమును, ప్రసాదములును పంపించబడును.

గమనిక: స్వాములవారిని నేరుగా దర్శించకోరే భక్త జనులు ప్రతి శుక్రవారము మాత్రము SAKTHINILAYAM, NO: 44, CHINNAKAMMALA STREET, TRICHIRAPALLI - 620 008, SOUTH INDIA అనే చిరునామాలో దర్శించవచ్చును. సమయపురం శ్రీ ముత్తుమారి అమ్మవారికి కానుకను భక్త జనుల కోరిక ప్రకారము M.O ద్వారా పంపవచ్చును.

**దర్శించండి.................... తరించండి.**